## మత్స్యకారులు అబివృద్ధికి పంచా సుత్రాలు

- మత్స్యకారు గ్రామాలలో మధ్యపాన నిషేదం
- మత్స్యకారులు విద్యవంతులై వారిలో సామాజిక అవగాహన పెరగాలి
- మత్స్యకారు గ్రామాలకు చెందిన ఉద్యోగస్తులు వాళ్ళు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి
- ప్రభుత్వ ఫథకాలను సరైనా రీతిలో అమలు పరిచేలా చూడాలి
- మత్స్యకారులు ఐక్యమత్యముగా ఉండి, మత్స్యకారు కులమును ST జాబితాలో చేర్చేవరకు పోరాడాలి.



LOVE TRUTH SERVICE

మత్స్యకార ఐక్య వేదిక


**SRI VEERA BRAHMENDRA SWAMY**
**CHARITABLE TRUST**

Yekuvuru, Nadumuru (Post), Baruva (Via), Sompeta (Mandal) Srikakulam Dist. A.P.
E-mail : contact@veeratrust.org, Website : veeratrust.org

SRI VEERA BRAHMENDRA SWAMY CHARITABLE TRUST
A/C No.33705040686, IFSC Code : SBIN0002695


# ఓ మత్స్యకార సోదరా!
# మేలుకో !!!



మత్స్యకార ఐక్య వేదిక



# ఓ మత్స్యకార సోదరా!
# మేలుకో, నీ హక్కుల కోసం పోరాడు !!
## - మత్స్యకార ఐక్య వేదిక

తీర ప్రాంతంలో వివిధ పరిశ్రమలు వలన కాలుష్యం పెరిగి చేపల సంపద తగ్గిపోయి, ఆదాయం లేక తన కుటుంబాన్ని పోషించు కోవటం కష్టమై అప్పుల పాలై, తీర్చలేక ఎక్కడైనా పనిచేయడానికి వలస వెళ్ళినా, ఇతర వృత్తుల్లో నైపుణ్యం లేక ఈ జీవితం అనే బండిని లాగలేక అష్ట కష్టాలు పడుతున్న తన బిడ్డలను చూసి గంగమ్మ తల్లి కన్నీటిని కార్చింది. యెన్నో సంవత్సరాలుగా నిస్వార్ధులు, అమాయకులైన గంగ పుత్రులను ఆ గంగమ్మ తల్లి తన సముద్ర తీరం అనే ఒడిలో పెట్టుకొని పెంచి పోషించినా, ఇప్పుడు పెరుగుతున్న కాలుష్యం, తగ్గుతున్న చేపల వేట మరియు పెరుగుతున్న స్వార్ధపరులు వలన తన పుత్రులు ఎలా బ్రతుకుతారోనని ఆందోళన పడుతోంది గంగమ్మ తల్లి.

గంగమ్మ తల్లి వైపు చూస్తూ, ఈ రోజు వేటకు వేళ్తే చేపలు దొరుకుతాయో లేదో సందేహంలో పడుతూ, వేటకు వెళ్లకు పోతే పూట గడవదని గుర్తుచేసుకొని కెరటాలతో పోరాటం చేసి, సముద్రమంతా తిరిగి చేపలు దొరకక అస్తమిస్తున్న సూర్యుడును చూసి నిరాశతో ఒడ్డుకు వస్తూ, చేపలు దొరికితే ఊరూరు తిరిగుతూ చేపలమ్మాలని తీరంలో ఎదురు చూసి మహిళలకు ఈ రోజు చేపలు దొరకలేదని చెప్పటానికి మొహమటపడి నిరాశతో, ఆయిల్ ఖర్చు ఎంత అయ్యిందోనని లెక్కలవేసుకుంటూ, ఈ వేల వేటకు వెళ్ళకపోయుంటే మంచిది అని అనుకొని మళ్ళీ తరువాత రోజు అప్పు చేసి ఆయిల్ కొని వేటకు వెళ్తారు. ఈ విధంగా సంవత్సరం అంతా వేట చేస్తే, అతి కొద్ది రోజులు మాత్రమే చేపలు దొరుకుతాయి. చేపలు దొరికిన రోజు ఆనందంలో కొందరు దగ్గరలోనున్న టౌన్‌కి వెళ్ళి సినిమా చూసి ఒక గ్లాస్ ఎక్కువ సారా త్రాగి అప్పులు అన్ని తీరిపోతాయని భ్రమలో ఉంటారు. సరియైన కోల్ట్ స్టోరేజ్ లేక పోవడంతో అతి తక్కువ రేటుకే చేపలు కొనుగోలు చేసిన కొందరు స్వార్ధపరులు సాహుకారులు మత్స్యకారులును మోసం చేయటం వలన, చేసిన అప్పులు తీరక దిగ్భ్రాంతి చెందుతున్నారు.

మత్స్య రంగం మన దేశ జిడిపి (GDP) లో 1 శాతం మరియు వ్యవసాయ జీడీపీలో 4.6% శాతం. సంవత్సరానికి 30 వేల కోట్ల రూపాయలకు పైగా విలువ గల చేపలు విదేశాలకు ఉత్పత్తి చేస్తుంది. CMFRI సెన్సస్ 2010 ప్రకారం, మన దేశంలో 3288 సముద్ర ఫిషింగ్ గ్రామాలులో 8,64,550 కుటుంబాలు చేపల వేట పై ఆధారపడి నివసిస్తున్నారు. దాదాపు 61% మత్స్యకారుల కుటుంబాలు బిపిఎల్ కేటగిరి కింద ఉన్నాయి.

మాంసం తినటం వలన ఆరోగ్య సమస్యలు వస్తుండటంతో అనేక దేశాలలో సముద్ర చేపలకు గ్లోబల్ డిమాండ్ పెరుగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రతి ఒక్కరు ఏడాదికి 40 నుండి 50 కిలోల చేపలు తినాలని సూచనలు చేసింది. కానీ ప్రస్తుతం ఏడాదికి తలసరి వినియోగం దాదాపు 4.1 కిలోలు మాత్రమే ఉంది. దేశంలో ఆహార భద్రతకు, ఆర్థిక వృద్ధి, జీవనోపాధి మరియు పేదరిక నిర్మూలనకు ఫిషరీస్ రంగం ఎంతో తోడ్పడి ముఖ్యమైన రంగాలలో ఒకటిగా పరిగణించబడుతుంది.

మత్స్యశాఖ భారతదేశంలో ముఖ్యమైన రంగాలలో ఒకటి అయినప్పటికి, లక్షల మంది ప్రజలకి ఉపాధి కల్పిస్తున్నప్పటికి మరియు దేశం ఆహార భద్రతకి తోడ్పడినప్పటికి, ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర మత్స్యకారులు మంచి జీవనోపాధి, సాంఘిక భద్రత మరియు అక్షరాస్యత సాధించటంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మన దేశంలో గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న మత్స్యకారులుతో సహా వేరు వేరు కులాలు వారు జీవనోపాధి మెరుగు కోసం ప్రభుత్వం వివిధ పథకాలు ప్రవేశ పెట్టినా మత్స్యకారుల తలరాత మారలేదు. మన దేశంలో బాగా వెనుకబడిన తరగతుల్లో మత్స్యకారులు ఒకరు. దశాబ్దాల కాలంగా ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు కూడు గూడు కోసం అండమాన్ & నికోబార్ దీవులు, గుజరాత్ మరియు వివిధ ప్రదేశాలకు వలస వెళ్లినా, వారి జీవిత ప్రయాణం సఫలం అవ్వకపోగా, ఎప్పటికైనా మంచి జీవితం కోసం వారి ఆశలు ఎడారిలో ఎండమావిలా మారాయి.

మత్స్య సంపద ద్వారా లక్షల మందికి పోషకాహారం అందించి సమాజానికి ఎంతో మేలు చేస్తున్నా మత్స్యకారలు మాత్రం కష్టాల్లో బ్రతుకుతున్నారు. అందరికి అన్నం పెట్టే రైతులు ఆత్మహత్యలు, కెరటాల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతున్న మత్స్యకారుల చావులకు ముగింపు ఎప్పుడు?.

ఆక్వాకల్చరే ప్రధాన లక్ష్యంగా ఆంధ్ర ఫిషెరీస్ డిపార్టుమెంట్ పనిచేసి చేపల ఉత్పత్తి పెంచినా, గత పది సంవత్సారులు కాలంగా సముద్ర మత్స్యకారులుని పట్టించి కోలేదు. ఫిషెరీస్ రంగం ప్రత్యక్షఆ, పరోక్షంగా 14 లక్షలు మందికి ఉపాది కల్పించినా, మత్స్యకారులకి కేటాయించే బడ్జెట్ మాత్రం చాలా తక్కువ. తమిళనాడు వంటి ఇతర తీర రాష్ట్రాలు, మత్స్యకారులు వార్షిక బడ్జెట్ కేటాయింపు 500 కోట్లు కంటే ఎక్కువ ఉంది.

సి.ఆర్.జెడ్ (CRZ) 2011 నియమాలు ఉల్లఘించి చేస్తున్న ఇసుక మైనింగ్ మరియు వివిధ ప్రాజెక్టుల వలన కలిగే జీవావరణ వ్యవస్థ యొక్క పరిణామాలు వలన మత్స్య సంపద అంతరించిపోయి వారి జీవనోపాధి పోతుంది అని మత్స్యకారుల చాలా శాతం భయపడుతున్నారు. మేము అభివృద్ధికి వ్యతిరేకం కారు కాని మమ్మల్ని కూడా అభివృద్ధిలో బాగం చేసుకొండి అని మత్సకారులు చెబుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ మత్సకారుల పరిస్థితి : మన రాష్ట్రంలో 974 కి.మీ. తీరప్రాంతంలో నున్న మత్స్యకార గ్రామాల్లో 1,63,427 కుటుంబాలు చేపల వేటపై ఆధారపడి బ్రతుకుతున్నాయి.

(i) విద్య : తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో 33% అక్షరాస్యత ఉంది. ఇందులో కేవలం 5% మాత్రమే ఉన్నత పాఠశ్శాల విద్యను కలిగి ఉన్నారు. మత్స్యకార గ్రామాల్లో కేవలం ప్రాథమిక పాఠశాలలు మాత్రమే ఉండి, చాలా గ్రామాల్లో ఉన్నత పాఠశాలలు లేక పోవడం ప్రధాన కారణం. చదివినా ఉద్యోగాలు రావని బలంగా కొందరు మత్స్యకారులు నమ్మటంలో తన పిల్లలను ఉన్నత చదువులకు పంపించటం లేదు. కొందరు చదివించాలని అనుకున్నా ఆర్ధిక స్థోమత లేక తన పిల్లలను చదివించుకోలేక పోతున్నారు. మరికొందరు ఆదాయం సరిపోక తన పిల్లలును చిన్న వయస్సులో స్కూలుకు పంపించకుండా, చేపల వేటకు లేదా ఇతర కూలీ పనులుకు పంపిస్తారు.

(ii) పేదరికం : మన దేశంలో మత్స్యకార కుటుంబాలు 61% బి.పి.ఎల్ కేటగిరిలో ఉండగా మన రాష్ట్రంలో 97% కుటుంబాలు బి.పి.ఎల్ కేటగిరిలో ఉన్నాయి. 40 మత్స్యగ్రామాలు అధ్యయనం చేయగా, 99% పేద కుటుంబాలు ఉన్నాయి. ఒక్క శాతం మంది టీచర్లు, డిఫెన్స్ మరియు ఇతర ఉద్యోగాలు చేసే వారు ఉన్నారు. సరియైన చేపల వేట లేకపోవడం, ఎక్కువ మంది సారా త్రాగే అలవాటు ఉండడం మరియు ప్రభుత్వం పట్టించుకోక పోవడం మత్స్యకారుల పేదరికానికి ప్రధాన కారణాలు.

(iii) మోటార్ బోట్లు : మత్స్యకార శ్రమ తగ్గించి, ఆదాయాన్ని పెంచే మోటార్ బోటు మిగతా రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రంలో చాలా తక్కువ శాతం ఉన్నాయి. ఒక మోటార్ కు 50 శాతం సబ్సిడీ (3000 రూపాయలు) ఇచ్చి మత్స్యకార్లును ఆదుకొనే పథకం ఉన్నా గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరియైన రీతిలో మోటార్లు సరఫరా చేయలేదు.

(iv) సౌకర్యాలు : చాలా మత్స్యకార గ్రామాల్లో త్రాగు నీటి సరఫరా లేక గొయ్యిల్లో నీరు త్రాగటం పక్కా ఇల్లు, మరుగు దొడ్లు, సరియైన రోడ్లు, బస్సు సౌకర్యం, ఆరోగ్య కేంద్రాలు, ఉన్నత పాఠశాలలు మరియు ఇతర సౌకర్యాలు లేక చాలా ఇబ్బందుల్లో బ్రతుకుతున్నారు.

(v) సామాజిక స్థితి : సమాజానికి పోషక విలువలు కలిగిన మత్స్య సంపదను అందించి ఎంతో మేలు చేస్తున్నా మత్స్యకారులును చాలా దిగువ స్థాయి వారిగా పరిగణింపబడుతున్నారు. మత్స్యకార కుటుంబానికి చెందిన విద్యార్థులు మరియు ఉద్యోగస్తులు నేను మత్స్యకార కులానికి చెందిన వాడనని చెప్పితే చాలా చిన్న చూపు చూస్తారని భయపడి వేరే కులం పేరు చెప్పి బ్రతుకుతున్నారు. ఏదైన ఆరోగ్య సమస్య వస్తే చిన్న ఆపరేషన్ కూడా చెయ్యించి కోవడానికి డబ్బులు లేక ఆసుపత్రి నుంచి వెనుకకు తీసుకు వచ్చి చనిపోయిన మత్స్యకారులును నా జీవిత కాలంలో ఎంతో మందిని చూసాను.

(vi) వలసలు : ఆదాయం సరిపోక మత్స్యకారులు గుజరాత్, మహరాష్ట్ర మరియు అండమాన్ నికోబార్ వంటి దీవులుకు ఎన్నో ఏళ్ళుగా వలస వెళ్తున్నారు. ఈ మధ్యనే యువకులు సౌది అరేబియ, దుబయ్ వంటి ఇతర దేశాలకు పని కోసం వలస వెళ్తున్నారు.

మత్స్యకారులు అభివృద్ధి కోసం ఈ క్రింది విధంగా సూచనలు చేయబడింది :-

1. ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకారులును ఎస్.టి (షెడ్యూల్డ్ తెగ)లో చేర్చడం :- భారత దేశంలో ఏ కులంతో గాని, ఏ మతంతో గాని పోల్చినా మత్స్యకారులు సామాజికంగా మరియు ఆర్థికంగా ఎంతో వెనుకబడి పోయారు. కనీస వసతులు లేక సరియైన సౌకర్యాలు లేక ఎన్నో కష్టాలు పడుతూ మత్స్యకారులు జీవితాన్ని కొనసాగిస్తున్నారు. చాలా రాష్ట్రాల్లో మత్స్యకారలు ఎస్.సి/ఎస్.టి. జాబితాలో ఉన్నారు. 1979లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మండల్ కమిషన్ మత్స్యకారులు పడుతున్న కష్టాలు మరియు అభివృద్ధికి దూరంగా వున్న వారి జీవన విధానం అధ్యయనం చేసి మత్స్యకారులును ఎస్.సి./ఎస్.టి జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో శ్రమించిన దివంగత కె. యర్రం నాయుడు (ఎం.పి)గారు మత్స్యకార కులాలును ఎస్.టి జాబితాలో చేర్చాలని 1999లో లోక్ సభలో చర్చించడం జరిగింది. మత్స్యకారులుని ఎస్.టి.లో చేర్చితే ఎస్.సి./ఎస్.టిలో ఉన్న పథకాలు ద్వారా వారు సహాయం పొంది అభివృద్ధి చెందుతారు.

2. మత్స్యకారుల మెరుగైన ప్రాతనిధ్యం దృష్టిలో పెట్టుకొని, మత్స్యకార తీర ప్రాంతాలును పునర్విభజన సమయంలో ప్రత్యేక నియోజకవర్గాలుగా గుర్తించాలని మండల్ కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. మన దేశంలో సుమారు 2 కోట్ల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మత్స్యశాఖ ఉపాధి కల్పిస్తుంది. మన దేశంలో వున్న మత్స్యకార కులాల జనాభా ప్రకారం కనీసం 12 మంది ఎం.పి.లు మత్స్యకారుల తరపున ప్రాతి నిధ్యం వహించాలి కాని, మత్స్యకారుల్లో పేదరికం-కారణంగా కనీసం ఒక ఎం.పి కూడా మత్స్యకారులు నుంచి లేక, మత్స్యకారుల సమస్యలు లోక్ సభ రాజ్యసభల్లో చర్చించే వారు కరువయ్యారు. మన దేశ మత్స్యకారులు అభివృద్ధి కాకపోవడానికి వున్న కారణాల్లో రాజకీయ ప్రాతినిధ్యం లేక పోవడం కూడా ఒక ప్రధాన కారణమే.

3. ఎన్నో సంవత్సరాలుగా మత్స్యకారులును ప్రభుత్వం పట్టించుకోలేదు కనుక ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మత్సకారులుకి 1000 కోట్లు రూపాయల కంటే ఎక్కువ వార్షిక బడ్జెట్ కేటాయించాలి. మత్సకారులకు కేటాయించే బడ్జెట్ తీర ప్రాంత మత్స్యకారులకు చేరటం లేదు. అందుకని తీర ప్రాంత మత్స్యకారులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. బడ్జెట్ ప్రణాళిక తయారు చేసినప్పుడు చేపల ఉత్పత్తి మాత్రమే లక్ష్యం కాకుండా, మత్స్యకారుల సంక్షేమం ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలి.

4. ఫిషరీస్ కోసం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యాలి.

5. ఆయిల్ సబ్సిడి : మోటారు పడవలతో మత్స్యకారులుకు గరిష్ట ఖర్చు ఆయిల్ పై అవుతుంది. సంవత్సర కాలంలో రోజు వేటకు వెళ్లినా చాలా తక్కువ రోజులు చేపలు దొరకడం వలన ఆయిల్ ఖర్చు ఎక్కువ అయ్యి అప్పలు పాలవుతున్నారు. అందుకని ఫిషింగ్ రోజులు పెరిగి మరియు వారి ఆర్ధిక పరిస్థితులు మెరుగు పడటానికి ఎక్సైజ్ డ్యూటీ సహ అన్ని పన్నులను 100% మినహాయింపు చెయ్యాలి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ ప్లేస్ వరకు రిజిష్టర్ అయ్యేబోట్లుకు మాత్రమే సబ్సిడి ఇస్తుంది. అలా కాకుండా, ఇప్పటి వరకు రిజిష్టర్ అయ్యే అన్ని బోట్లుకు ఆయిల్ సబ్సిడి అందేలా చూడాలి.

6. మత్స్యకారుల హక్కుల చట్టం : ఒక రైతు కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేస్తే ఆ పొలం మీద ఆ రైతుకి కొంత హక్కు కలుగుతుంది. మత్స్యకారులు తర తరాలుగా తీర ప్రాంతంలో నివసిస్తున్నా గుప్పెడు ఇసుక మీద కూడా అధికారం సాధించ లేకపోయారు. సముద్ర వనరులను మైనింగ్, పారిశ్రామికీకరణ మరియు ఇతర ప్రాజెక్టులు నుండి రక్షించడానికి తీరప్రాంతం వెంబడి నివసిస్తున్న లక్షల మత్స్యకారులకు తీరప్రాంతంపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం మత్స్యకారుల హక్కుల చట్టం చేసి అమలు చేయాలి.

7. ఇంటిగ్రేడ్ కోస్టల్ డవలఫ్‌మెంట్ ప్రోగ్రామ్ : సమాజంలో ఏ కులంతో పోల్చినా మత్స్యకారులు బాగా వెనుకబడిపోయారు. సరియైన వసతులు లేక అభివృద్ధికి దూరంగా బ్రతుకుతున్నారు. CMFRI లెక్కల ప్రకారం 97% కన్నా ఎక్కువ మత్స్యకార కుటుంబాలు పేదరికం రేఖకు దిగువన ఉన్నారు. అందువలన కోస్టల్ డెవలఫ్‌మెంట్ ప్రొగ్రాంలో బాగంగా పక్కా ఇళ్ళు, త్రాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుదీకరణ, డ్రైనేజ్, డిజిటల్ గ్రందాలయాలు, మత్స్యకారులకు ఆస్పత్రులు మరియు మత్స్య గ్రామాల్లో పాఠశాలలు సహా సౌకర్యాలు అందించడం ద్వారా మత్స్యగ్రామాలను అభివృద్ధి చెయ్యాలి. ఇప్పటికే కేరళ రాష్ట్ర ఫిషింగ్ గ్రామాలు అభివృద్ధి కోసం కోస్టల్ డెవలఫ్‌మెంట్ ప్రొగ్రామ్ ప్రవేశ పెట్టింది.

8. ఫిషరీస్ డిపార్టుమెంట్లో మార్పులు : ప్రతి 5 తీర గ్రామలకి ఒక సంక్షేమ అధికారి, మత్స్యకార భవనం అవసరం. మత్స్యకారుల్లో నిరక్ష్యరాస్యత ఎక్కువ మరియు ప్రభుత్వ పథకాలుపై సరియైన అవగాహన లేదు కనుక ఈ మత్స్యకార అధికారి, మత్స్యశాఖ పథకాలను అమలు చేసే బాధ్యతలు తీసుకోవాలి. మత్స్యశాఖ మత్స్యకారులును అభివృద్ధి చేసే దిశగా ప్రణాళిక వేసి పని చెయ్యాలి.

9. 4% రేటుకే గ్రూపు రుణాలు : ప్రభుత్వం ఒక వ్యక్తికి రుణాలు ఇవ్వడం వలన, వేట చేయని ఇతరులు ఆ రుణాలు తీసుకోవడం వలన మత్స్యకారులకు రుణాలు అందడం లేదు. అందుకని ప్రభుత్వం ఒక వ్యక్తికి రుణాలు ఇవ్వకుండా గ్రూపుగా 5 లేక 10 మంది మత్స్యకారులుకి ఇవ్వాలి. గ్రూపుగా 5 లేదా 10 మత్స్యకారులకు 5 లక్షలు లేదా 10 లక్షల విలువ చేసే మోటారుతో నడిచే పడవలు మరియు వలలు కొనుకోవడానికి ప్రభుత్వం 90% సబ్సిడి మరియు 10% రుణం ఇవ్వాలి.

10. సముద్రంలో వేట చేసేటప్పుడు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

11. సముద్రంలో వేట చాలా కష్టమైనది మరియు 50 సంవత్సరాలు వయస్సు దాటిన వారు వేటకు వెళ్తే ప్రాణానికే ప్రమాదం కావున 50 సంవత్సరాల పైబడిన మత్స్యకారులకు నెలకు రూ 2000 ఫెక్షన్ ఇచ్చి అదుకోవాలి మరియు వితంతువులకు నెలకు రూ. 2000 ఫెక్షన్ ఇచ్చి అదుకోవాలి.

12. సుమారు 8000 కి.మీ కు పైగా వున్న మన దేశ తీర ప్రాంతంలో మత్స్యకారులు నివసిస్తూ, 24 గంటలూ

సముద్రంలో వేట చేస్తూ, అసాంఘిక శక్తులైన తీవ్రవాదులు నుంచి స్మగ్లింగ్ నుంచి మన దేశానికి రక్షణ కల్పిస్తున్నారు. అందువలన కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసు, పోర్ట్స్, షిప్పింగ్, మత్స్య సంస్థలు, మత్స్య విభాగాలు మరియు చేపలు ప్రోసెసింగ్ కేంద్రాలులో మత్స్యకారులకు ప్రత్యేక ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వాలి.

13. ఇన్ బోర్డ్ మోటార్లను / ఔట్బోర్డ్ మోటార్లను సబ్సిడి ద్వారా పంపిణీ చేసే పథకం సక్రమంగా అమలు చేయాలి. ప్రభుత్వం సరఫరా చేసే మోటారు రకం మత్స్యకారుల అవసరానికి తగినట్టుగా వుండాలి. పర్యావరణ అనుకూలమైన సముద్ర ఫిషింగ్ ప్రోత్సహించటం కొరకు గాలి మరియు నీటి కాలుష్యం తగ్గించడం కోసం సి.ఎన్.జి మోటార్లను ప్రవేశపెట్టాలి.

14. జెట్టిల నిర్మాణం : పడవ బొల్తా కొట్టి కెరటాల్లో మునిగిపోయి తుది శ్వాస విడిచి గంగమ్మతల్లిలోనే కలిసిపోయే మత్సకారులు ఎంతో మంది. మన రాష్ట్రంలో జెట్టిలు లేకపోవడం వలన పడవలు కెరటాల్లో బొల్తా కొట్టి మత్స్యకారులు ప్రాణాలు కోల్పోతున్నారు. మరియు తుఫాన్లు సమయంలో బాగా బరువగా ఉన్న బోట్లు మొయ్యలేక సముద్రం లోనే వదిలి వెయ్యడం వలన బోట్లు నాశనమై లక్షల రూపాయిలు నష్టం కలిగి తరువాత బోట్లు కొనుకోలేక ఉపాధి కోల్పోయి అప్పుల పాలవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు యున్న 09 కోస్తా జిల్లాలలో సరైన ప్రదేశాలలో ఫిషింగ్ జెట్టిలు నిర్మాణం చెయ్యాలి. పోర్ట్ నిర్మాణంతో (ఉదహరణకు భావనపాడు) పాటు మేజర్ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేయాలి. పోర్ట్ నిర్మాణం ప్రభావిత మత్స్యకార కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మత్స్యకారులును ఆదుకోవాలి. భావనపాడులో మేజర్ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేస్తే, విశాఖపట్నం హార్బర్ లాగ వేల మంది మత్స్యకారులు అక్కడ నుంచి పెద్ద బోట్లుతో వేట చేయటం వలన మత్స్యకారులు అభివృద్ధి చెందుతారు.

15. ఈస్ట్‌కోస్ట్ ప్రాంతంలో ఏప్రిల్ 15 నుంచి మే 29 వరకు మరియు వెస్ట్ కోస్ట్ ప్రాంతంలో జూన్ 15 నుంచి జులై 29 వరకు వేట నిషేధం. ఈ సమయంలో మత్స్యకారులు వేరే ఉపాధి లేక కుటుంబ జీవనం చాలా కష్టం అవుతుంది. వేట నిషేద కాలంలో ప్రభుత్వం సముద్ర మత్స్యకారుల కుటుంబాలకు 40 కిలోల బియ్యంతో పాటు నెలకు 7000 రూపాయిలు సహాయాన్ని అందించాలి.

16. లీన్ ఫిషింగ్ నెలల్లో సేవింగ్స్-కమ్-రిలీఫ్ పథకం క్రింద కొస్తా జిల్లాలలో సముద్ర మత్స్యకారుల కుటుంబాలకు నెలకు 6,000 రూపాయిలు ఇవ్వాలి.

17. చాలా మంది మత్స్యకారులు వారి పిల్లలును 10వ తరగతి పాస్ అయ్యిన తరువాత ఆర్ధిక స్తోమత లేక ఇంటర్ చదివించడానికి ముందుకు రావడం లేదు. మెరుగైన విద్య కోసం ప్రతి మత్స్యకార గ్రామం నుండి విద్యార్థులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేసే ఇంటర్మీడియట్ ప్రైవేట్ కళాశాలలో చదువుకోవడానికి ఫీజు రీంబర్సెమెంట్ ఇవ్వాలి. లేదా మత్స్యకార విధ్యార్థుల కోసం రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలు స్థాపించాలి.

18. మత్స్యకార విద్యార్థులకు (గురుకుల పాఠశాలలు) రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం: గోదావరి, కృష్ణా, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో 04 మత్స్యకార రెసిడెన్షియల్ పాఠశాలలు (మత్స్యకారులను కోసం 46% సీట్లు) ప్రాచ్యంలో ఉన్నాయి. కాబట్టి శ్రీకాకుళం వంటి మిగిలిన జిల్లాల్లో కూడా (దాదాపు 45,000 తీర మత్స్యకారుల కుటుంబాలు ఈ జిల్లా నుండి ఉన్నాయి) గురుకుల పాఠశాలలు ఏర్పాటుచెయ్యాలి.

19. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలంలో ఉప్పలాం పంచాయితీ మత్స్యకార గ్రామల్లో ఉన్న మత్స్యకార భవనాలను మత్స్యకారలు గ్రంథాలయాలుగా మార్చారు. చేపలు వేట నుంచి వచ్చిన తరువాత రోజు న్యూస్ పేపర్లు

చదవడం వలన వారిలో సామాజిక అవగాహన పెరిగింది. విద్యార్థులు రోజు కాంపిటేటివ్ బుక్స్ చదవడం వలన ద్వారా గ్రంధాలయం చాలా ఉపయోగపడుతుంది. ఈ విధంగా అన్ని గ్రామాల్లో గ్రంధాలయాలు ఉంటే ప్రజలు అభివృద్ధి చాలా దోహదపడతాయి. కాబట్టి మత్స్యకార గ్రామాల్లో డిజిటల్ గ్రంధాలయాలు స్థాపించాలి.

**20.** మైనింగ్ మరియు వివిధ ప్రాజెక్ట్‌ల నుంచి మత్స్యకారులును కాపాడటానికి కోస్టల్ నియంత్రణ జోన్ నోటిఫికేషన్ (CRZ 2011) చట్టబద్దం చెయ్యాలి. తీరంపై పరిశోధన చేసిన శాస్త్రవేత్తలకు ఇసుకులోనున్న ఖనిజాలు కనిపించాయి. గాని మత్స్యకారులు పేదరికం కనిపించక పోవడం విచిత్రంగా ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం, డొంకూరు మరియు తీర ప్రాంత గ్రామాల్లో మైనింగ్ ప్రాజెక్ట్‌లు చెయ్యకుండా అప్పచేసిన దివంగత యర్రం నాయుడు (ఎం.పి) గారు మరియు శ్రీ గౌతు శ్యామ సుందర శివాజీ (ఎం.ఎల్.ఎ) గారు మత్స్యకారులుకు ఎంతో మేలు చేసారు.

**21.** మెరైన్ ఫిషింగ్ నియంత్రణ చట్టం : తీరం నుండి 8 కిమీ వరకు సంప్రదాయ మత్స్యకారులకు ఫిషింగ్ కోసం కేటాయించారు. ప్రభుత్వం సముద్ర ప్రాంతాల్లో పర్యవేక్షణ మరియు నిఘా కోసం తగిన సంఖ్యలో బోట్లు ఏర్పాటు చేయాలి.

**22.** చేపలమ్మే మహిళలకు ఐస్ బాక్సులను ఉచితంగా సరఫరా చెయ్యాలి.

**23.** కోల్డ్ స్టోరేజ్ లేక పోవడం వలన రుణదాతలు, స్థానిక వ్యాపారులు అతి తక్కువ ధరకే చేపలు కొనుగోలు చేసి మత్స్యకారుల్ని దోచుకుంటున్నారు. అందువలన ప్రభుత్వం ప్రతి 5 తీర గ్రామాలకు ఒక మిని కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు చెయ్యాలి. కోల్డ్ స్టోరేజ్ కోసం ఉచిత విద్యుత్ సరఫరా చెయ్యాలి.

**24.** చేపలు ప్రాసెసింగ్ హబ్ ఏర్పాటు చెయ్యాలి. మత్స్యకార గ్రామాలుకు దగ్గరలో ఉన్న పట్టణాల్లో చేపల మార్కెట్లు ఏర్పాట్లు చెయ్యాలి.

**25.** చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు శిక్షణ ఇవ్వాలి. కొత్త ఫిషింగ్ టెక్నాలజీ వంటి విషయాలను, పరిశుభ్రమైన చేపలు ప్రాసెసింగ్, ప్రభుత్వం పథకాలపై అవగాహన, నిషేద సమయంలో జీవనోపాధి ప్రత్యామ్నాయ పద్ధతులు, ఆరోగ్యం వారి పిల్లల విద్య మరియు తుఫానులు లేదా ఏ ఇతర సహజ విపత్తుల నుండి రక్షణ వంటి విషయాలుపై అవగాహన కోసం ప్రతి చేపల గ్రామం నుండి కొందరు మత్స్యకారులను ప్రతి సంవత్సరం శిక్షణ ఇవ్వాలి.

**26.** మత్సకారుల కోసం డిజైన్ చేసిన వెబ్ సైట్‌లో మత్స్యకారుల తాజా సమాచారం పెట్టాలి. మత్స్యకార్యకలాపాలపై స్టేటస్ రిపోర్ట్ ఉండాలి. బడ్జెట్, కొనసాగుతున్న పథకాలు వంటి తాజా నివేదికలు, నిధులు కేటాయింపు, అధికారుల ఫోన్ నంబర్లు ఉంచాలి.

**27.** ప్రభుత్వం ఫిషరీస్ విశ్వవిద్యాలయం స్థాపించాలి. (ఫిషరీస్ విశ్వవిద్యాలయాలు తమిళనాడు, కేరళలో ఉన్నాయి.)

**28.** సాధారణ బస్సు ద్వారా మహిళలు చేపలు రవాణా చేస్తుంటే, మిగతా ప్రయాణీకులు వాసన అని ఫిర్యాదు చేయటం వలన మహిళలు అవమానంగా భావిస్తున్నారు. తీర గ్రామాలకు సమీపంలోని పట్టణం చేపల తీసుకు వెళ్లటానికి చేపలమ్మే మహిళల కోసం ప్రత్యేక బస్సులు మరియు ఇతర వాహనాలు ఏర్పాటు చెయ్యాలి.

**29.** తీర ప్రాంత గ్రామాల్లో నివసిస్తున్న మత్స్యకార్లు మూత్రపిండాల సమస్యలు, ఆస్తమా, కంటి దృష్టి సమస్య, వెన్ను నొప్పి వంటి ఆరోగ్య సమస్యలుతో బాధపడుతున్నారు. ప్రభుత్వం కనీసం నెలకు ఒకసారి మెడికల్ చెకప్

కోసం ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు చెయ్యాలి. ప్రతీ మత్స్యకార గ్రామ పంచాయితిలో ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చెయ్యాలి.

30. కలుషితమైన త్రాగునీటి వలన తీర గ్రామాల ప్రజలు అనేక వ్యాధులుతో బాధపడుతున్నారు. పరిశుభ్రమైన త్రాగు నీటి సరఫరా కోసం మినరల్ వాటర్ ప్లాంట్స్ ప్రతీ తీ గ్రామంలో నిర్మించాలి.

31. తుఫాన్లు వంటి సహజ విపత్తుల సమయంలో భద్రత కోసం పూరిళ్లలో నివసిస్తున్న తీర గ్రామాల ప్రజల తరలింపును నివారించేందుకు మత్స్యకారులను పక్కా ఇళ్లు నిర్మించాలి.

ఇద్దివానిపాలెం (కవిటి మండలం) గ్రామం సముద్ర తీరానికి అతి దగ్గరలో ఉండడం వలన, తుఫాను సమయాల్లో గ్రామాన్ని ముంచి వేస్తుండడం వలన గ్రామస్తులు భయాందోళనలో బ్రతుకుతున్నారు. వారికి సురక్షిత ప్రాంతంలో పక్కా ఇళ్లు (సుమారు 700) నిర్మాణం చెయ్యాలి.

32. మత్స్యకారులకు సంక్షేమ పథకాల కింద ఆర్ధిక సాయాన్ని నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్ఫర్ (చీజుఖీ) ద్వారా నేరుగా వ్యక్తిగత లబ్దిదారుని ఖాతాకు బదిలీ చెయ్యాలి. (ఈ విధానం తమిళనాడులో అమలులో ఉంది.)

33. ప్రతీ మత్స్యకార గ్రామంలో, తీర మత్స్యకారుల కోసం అనూహ్యంగా ఉపయోగపడే : (1) చేపలు ఎండబెట్టి వేదిక (2) వలల మరమ్మతు హాల్ (3) కమ్యూనిటి హాల్ (4) చేపల లేండింగ్ సెంటర్లు ఉండాలి.. డీప్ సీ ఫిషింగ్ పాలసీ కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చెయ్యాలి. మన దేశ మత్స్యకారులుకు 500 మీటర్లు లోతు తరువాత చేపల పట్టే సామర్ధ్యం లేదని, విదేశీ ట్రాలర్లు మరియు విదేశీయులు ద్వారా చేపలు పట్టడానికి అనుమతి ఇవ్వాలని ఈ పాలసీ చెపుతుంది. చంద్రయాన్ వంటి ప్రాజెక్ట్లు ద్వారా సత్తా ప్రపంచానికి చాటి చెప్పిన మన దేశానికి సముద్రంలో చేపలు పట్టే సామర్ధ్యం లేదంటే ఇంతకన్నా హాస్యం ఏముంది? ఈ పాలసీ పెద్ద పెద్ద కంపెనీలకు ఉపయోగపడి, మత్స్యకారులకు సముద్రంలో చేపల దొరకక నిరుపేదలగా మార్చుతుంది.

34. మత్స్యకారుల అభివృద్ధి కోసం నిపుణలు, అధికారులు, మత్స్యకార సంఘాలు మరియు మత్స్యకార కులానికి చెందిన విద్యాధికులతో సంప్రదింపులు చేసి 2020 ప్రణాళిక తయారు చెయ్యాలి.

1. ఓ మత్స్యకార సోదరా! అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్న సమాజాన్ని చూడు మనం వెనుక బడటానికి కారణం ఏమిటి? మన కోసం ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినా, మనలో మార్పు రానంతవరకు, మనం అభివృద్ధి చెందలేము. నేను మత్స్యకారుడుని అని గర్వంగా చెప్పకొనే రోజు ఎప్పుడు వస్తుంది? మత్స్యకారులంతా ఐకమత్యంగా ఉండి, మన హక్కులు కోసం పోరాడితే, మనల్ని పట్టి పీడిస్తున్న పేదరికాన్ని ఓడించ వచ్చునని నా అభిప్రాయం.

2. మన మత్స్యకారులు సారాకు బానిసై, సంపాదనంతా సారా త్రాగడానికే ఖర్చు పెట్టటం వలన, మత్స్యకార స్త్రీలు ఊరురా తిరుగుతూ చేపలు అమ్మక పోతేగాని మనకు రోజు గడవటం లేదు. ఓ మత్స్యకార సోదరా! సమాజంలో అన్ని వర్గాల్లో స్త్రీలు సంతోషంగా ఉంటే, మన స్త్రీలు మాత్రం ఎండలో తిరుగుతూ చేపలు అమ్ముకొని ఇన్ని కష్టాలు ఎందుకు పడుతున్నారు? ఒక్కసారి ఆలోచించు. సారా త్రాగటం మాని, నీవు మంచి మార్గంలో నడిస్తే నీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మన రాష్ట్రంలో బెల్టు షాపులు రద్దు చేసినా, మన మత్స్యకార గ్రామాల్లో మాత్రం కొందరు స్వార్ధ మత్స్యకారులు, వారి స్వలాభం కోసం బెల్టుషాపులు నడిపిస్తున్నారు. బెల్టుషాపులు మూయించి మనల్ని అభివృద్ధి చెయ్యాలనే ప్రభుత్వ ఆలోచనను గౌరవించాలి.

3. మన వెనుకుబాటుతనానికి మరియొక ప్రధాన కారణం నిరక్షరాస్యత. మీరు ఎన్ని కష్టాలు పడినా సరే మీ పిల్లలని మాత్రం స్కూలుకు పంపించి, బాగా చదివించి వారిని విద్యావేత్తలుగా చెయ్యాలి.

4. మీరు మీ గ్రామంలో గ్రంధాలాయాన్ని స్థాపించండి. కొన్ని మత్స్యకార గ్రామాలు వారి గ్రామంలో వున్న వలల మరమ్మతు హాలును లేదా కమ్యూనిటీ హాలును గ్రంధాలయలుగా మార్చడం వలన ఆ గ్రామ ప్రజల్లో సామాజిక అవగాహన పెరిగింది. మరియు విద్యార్ధులు గ్రంధాలయానికి వెళ్లి చదువు కోవడం వలన వారి ఉద్యోగ సంపాదనకు ఎంతో మేలు చేస్తాయి.

5. బాల్య వివాహాలు రద్దు చేయాలి.

6. దళారి వ్యవస్థని రద్దు చేయాలి.

7. రూరల్ ఫైనాన్స్ లేకుండా ఉండాలి.

8. ప్రభుత్వాలు అందించే వివిధ రకాలైన పథకాలు సకాలములో అమలు జరిగేలా చూసుకోవాలి.

9. మన కులాన్నిఎస్టి జాబితాలో చేర్చేంత వరకు పోరాటం సాగించాలి.

ఎన్నికల సమయంలో సారా త్రాగి గొడవలు పడడం, వలలు, పడవలును కాల్చి నాశనం చేసుకుంటున్న ఓ మత్స్యకార సోదరా! ఒక్కసారి ఆలోచించు! ఇప్పటి వరకు నీవు ఏమి సాధించావు? మనమందరం ఐక్యతగా వుంటే అభివృద్ధి మనకు పాదాభివందనం చేస్తుంది. ఓ మత్స్యకార సోదరా! మేలుకో.

ముఖ్యముగా మత్స్యకార విద్యార్ధులకి, ఉద్యోగస్తులకు నాది ఒక చిన్న విన్నపం. డాక్టర్ అబ్దుల్ కలాం చెప్పినట్టుగా, మీరు మీ కుటుంబం గురించి, మీ జీవితాలు గురించి, మీ ఊరు అభివృద్ధి వైపు పయనించే కలలు కనండి. చాలా మంది విద్యార్థులు మత్స్యకార కుటుంబానికి చెందిన వాడినని చెప్పడానికి సిగ్గుపడుతున్నారు. ఓ సోదరా, నీవు మత్స్యకారుడిగా పుట్టినందుకు గర్వపడినప్పడే, నీవు తోటి మత్స్యకారులకు సహాయం చేయగలవు.

"ఉద్యోగాలు చేస్తున్న ఓ మత్స్యకార సోదరులారా! నీ తోటి మత్స్యకారులకు సహాయపడి, నీ గ్రామ అభివృద్ధి అనే బాధ్యతను మీ భుజాలు మీద వేసుకోండి... మన దేశంలో ఉన్న ప్రతీ గ్రామాన్ని, ఆగ్రామానికి చెందిన ఉద్యోగస్తులంతా కలిసి దత్తత తీసుకొంటే మన దేశం అతి తక్కువ కాలంలో అభివృద్ధి దేశంగా మారి అతి శక్తివంతమైన దేశంగా మారుతుందని నా నమ్మకం."

(మత్సకార గ్రామంలో పుట్టి, చిన్నప్పడు చేపల వేట చేస్తూ చదువుకుని శాస్త్ర వేత్త అయిన శ్రీ గంట వెంకటరావు, తోటి మత్స్యకారుల అభివృద్ధి కోసం రచించిన "స్టెప్స్ టు సస్టైన్ ఫిషరీస్ లైవ్లీహుడ్ (2014) పుస్తకంలో ఈ ముఖ్యాంశాలు వ్రాయబడినవి)

**మత్స్యకారుల ఐక్యత వర్ధిల్లాలి .**